www.methukuseema news
Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం
తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | మంగళవారం | 19 నవంబర్ 2024

Published from : Hyderabad,Sanagareddy
పేజీలు :04 వేల : 5.00

మెతుకు సీమ
నిత్యం - ప్రజల పక్షం
తెలుగు దిన పత్రిక

మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయట పెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలనా కథనాలకు కేరాఫ్ గా నిలిచిన ' మెతుకు సీమ '

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో సంచలంగా దూసుకెళ్తున్న ' మెతుకు సీమ '
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా,
నియోజకవర్గం జిల్లాల వారిగా విలేకరులు కావలెను,
9032793832 , 8848667610

## మహిళాశక్తికి వందనం
## మహిళల ప్రగతికి అభివందనం





TELANGANA
RISING

మాజీ ప్రధాని "ఉక్కు మహిళ" మన
ప్రియతమ నాయకురాలు
**శ్రీమతి ఇందిరా గాంధీ** గారి
జయంతి ఉత్సవాలు

**ప్రజా విజయోత్సవాలు**
**తేదీ:**
19-11-2024, మధ్యాహ్నం 2.30 గంటలకు
**వేదిక:**
యూనివర్సిటీ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీ మైదానం
సుబేదారి, వరంగల్.

## మాట ఇచ్చాం. పూర్తి చేశాం.



### మహాలక్ష్మి

**ఉచిత బస్సు ప్రయాణం:** అధికారం చేపట్టిన 48 గంటల్లోనే 2 గ్యారంటీల అమలుకు శ్రీకారం. నవంబర్ 17,2024 నాటికి 109.80 కోట్ల మంది మహాలక్ష్మి ప్రయాణికులకు రూ.3,710.22 కోట్లు ఆదా. రాష్ట్ర వ్యాప్తంగా 7,292 తెలంగాణ ఆర్టీసి బస్సుల్లో మహాలక్ష్మి అమలు.

**రూ. 500కే గ్యాస్ సిలిండర్:** 40 లక్షల మంది లబ్దిదారులతో మొదలై, ప్రస్తుతం 43 లక్షల మందికి లబ్ది.
రీఫిల్ చేయించుకున్న 1,41,76,222 గ్యాస్ సిలిండర్ లకు రాయితీగా ప్రభుత్వం రూ.394·13 కోట్లు చెల్లించింది.

### ఇందిరా మహిళాశక్తి

మార్చి 12,2024 న **గౌ || ముఖ్యమంత్రి గారి** చేతుల మీదుగా మహిళా శక్తి శుభారంభం,
1 లక్ష కోట్ల రుణాలు. ఐదేళ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం.
రాష్ట్రవ్యాప్తంగా మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళా శక్తి సముదాయాలు ప్రారంభం.

### గృహజ్యోతి

**గృహజ్యోతి '0' బిల్లు:** 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్. లబ్దిదారులు: 49,54,834 కుటుంబాలు. మార్చి 2024 నుండి నవంబర్ 2024 వరకు జారీచేయబడిన 3,64,57,380 జీరో బిల్లులకు రూ1,336 కోట్లను ప్రభుత్వం భరించింది.

### ఇందిరమ్మ ఇండ్లు

119 నియోజకవర్గాలలో అమలు. ప్రతి నియోజకవర్గంలో ఏడాదికి 3,500 ఇందిరమ్మ ఇళ్ళు పంపిణీ. 5 సం||ల్లో 20 లక్షల ఇళ్ళు కేటాయింపు. ఈ ఆర్థిక సంవత్సరం రూ.22,500 కోట్ల వ్యయంతో 4,50,000 ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు.

## ప్రజాపాలనలో ప్రథమ సంవత్సరం

జారీ చేసిన వారు: స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం

## చెరువుల రక్షణ కోసం హైడ్రా కీలక నిర్ణయం!

- పీసీబీతో కలిసి పని చేయాలని హైడ్రా నిర్ణయం
- పీసీబీ మెంబర్ రవితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ
- కాల్వలు, చెరువుల్లోకి మురుగునీరు రాకుండా చేపట్టాల్సిన చర్యలపై చర్చ



హైదరాబాద్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) మెంబర్ సెక్రటరీ రవితో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను పరిరక్షించడం కోసం హైడ్రా... పీసీబీతో కలిసి పని చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో పీసీబీ కార్యాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, పీసీబీ మెంబర్ సెక్రటరీ రవి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు... కాల్వలు, చెరువుల్లోకి మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు రాకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. పారిశ్రామిక వ్యర్థాలు డంప్ చేయకుండా ఇరు విభాగాల సిబ్బందితో గట్టి నిఘా పెట్టాలని నిర్ణయించారు. చెరువులు, కాల్వల్లో కలిసే వ్యర్థాలు ఏ కంపెనీ నుంచి వస్తున్నాయో గుర్తించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. త్వరలో పారిశ్రామిక వర్గాలతో సమావేశమై పీసీబీ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పిస్తారు. పారిశ్రామిక వర్గాలతో పాటు పర్యావరణవేత్తలు, విద్యార్థులు, స్థానికులతోనూ సమావేశమై... వీరితో చెరువుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించారు.

## గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయటపెట్టలేదు?



హైదరాబాద్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల క్రితం చేసిన సమగ్ర కుటుంబ సర్వేను ఎందుకు బయట పెట్టలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించారు. కులగణనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత కేసీఆర్ ప్రభుత్వం చేసిన తప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దుతోందన్నారు. ప్రతిపక్షంగా మంచి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో దూరదృష్టితో కులగణన సర్వేను చేపట్టిందన్నారు. కులగణనపై ప్రతిపక్షాల ఆరోపణలు అర్థం లేనివి అన్నారు. కులగణన శాస్త్రీయంగా చేస్తున్నట్లు చెప్పారు. మనిషి ఎక్స్‌రే మాదిరిగా సర్వే జరుగుతోందన్నారు. తమ ప్రభుత్వం ఏ పనిని కూడా కక్ష పూరితంగా చేయడం లేదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలోని నేతలు చేసిన అక్రమాలపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## తెలంగాణలో నిజాం రాజ్యాంగం అమలవుతోంది



హైదరాబాద్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో నియంతలు రాజ్యమేలుతున్నారని, నిజాం రాజ్యాంగం అమలవుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. "ప్రశ్నిస్తే సంకెళ్లు... నిలదీస్తే అరెస్టులు... నియంత రాజ్యమిది... నిజాం రాజ్యాంగమిది" అంటూ రాసుకొచ్చారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపినందుకే కొణతం దిలీప్ గారిని అరెస్ట్ చేశారని ఆరోపించారు. విచారణకు రమ్మని పిలిచి అక్రమంగా అరెస్ట్ చేస్తారా? అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. అక్రమ అరెస్టులతో ఎన్నాళ్లు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారని నిలదీశారు. ప్రజాస్వామ్య ప్రేమికులం... ప్రజాస్వామ్యబద్ధంగానే ఎదుర్కొంటామని పేర్కొన్నారు. నీ అక్రమ అరెస్టులకో... నీ ఉడత బెదిరింపులకో భయపడేది లేదు, ఈ అక్రమ అరెస్టులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరని పేర్కొన్నారు. అదానీ విషయంలో కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని కేటీఆర్ అంతకుముందు మరో ట్వీట్ చేశారు. మిస్టర్ రాహుల్ గాంధీ అంటూ ఆయనను ఉద్దేశించి ఇంగ్లీష్‌లో ట్వీట్ చేశారు. మీ ద్వంద్వ వైఖరి కలవరపెడుతోందని, అసలు మీ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మోదీ-అదానీ కలిస్తే స్కాం అయితే... రేవంత్-అదానీ కలిస్తే న్యాయం అవుతుందా? అని నిలదీశారు. ధారవికి లక్ష కోట్లు వెచ్చిస్తున్నప్పుడు అది కుంభకోణమైతే... మూసీ ప్రాజెక్టుకు లక్షా యాభై వేల కోట్లు ఖర్చు చేస్తే న్యాయం అవుతుందా? అని నిలదీశారు. మీ వైఖరి బీజేపీకి భిన్నంగా ఉందా? మీ వైఖరి రాష్ట్రానికి రాష్ట్రానికి... ఎన్నికలకు ఎన్నికలకు మారుతుందా? అని ప్రశ్నించారు. బీజేపీ, కాంగ్రెస్... ఈ రెండూ ప్రజాస్వామ్యానికి, అభివృద్ధికి సురక్షితం కావన్నారు.

# కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే కాంగ్రెస్ పార్టీ రిపేర్లు చేస్తుంది

- కాంగ్రెస్ పార్టీ కట్టిన ప్రాజెక్టు 70 ఏళ్లయిన చెక్కు చెదరలేదు - కాళేశ్వరం ప్రాజెక్టులో బీటలు బారుతున్నాయి - అభివృద్ధిపై చర్చకు హరీశ్ రావు సిద్ధమా - వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ మిగలదు - టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ - దేశంలో కులగణన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ ఒక్కటే.. - ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు - మంత్రి దామోదర రాజనర్సింహా





కరస్పాండెంట్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే అధికారంలోకి వచ్చిన కేసీఆర్ రాష్ట్రాన్ని ఆగం చేస్తే ప్రస్తుతం కాంగ్రెస్ రిపేర్లు చేస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. సోమవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గత 10 ఏండ్లలో రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేశాడని, బంగారు తెలంగాణ అంటే కేసీఆర్ కుటుంబం మాత్రమే బంగారుమయం అయ్యిందని ఆరోపించారు. 70 ఏండ్ల క్రితం కట్టిన నాగార్జున సాగర్, తుంగబద్ర, బక్రానంగల్ ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం కడితే ఇప్పటి వరకు చెక్కు చెదరలేదన్నారు. కానీ కమీషన్ల కోసం కట్టిన కాళేశ్వరం పూర్తిగా బీటలు వారిందని ఆరోపించారు. తెలంగాణలో అభివృద్ధి జరగలేదని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా రూ.18వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు తెలిపారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశామని వివరించారు. అదే విధంగా త్వరలో రైతు బందు పథకం కూడా అమలు చేస్తామని ప్రకటించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ రూ.56వేల కోట్లు అప్పు చేస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ రాష్ట్రంలో రూ.8లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. నెలకు వారు చేసిన అప్పుకు రూ.10వేల కోట్ల వడ్డీ కడుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాదాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదే నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడితే కేసీఆర్ 10 ఏండ్లలో 50వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిని 11 నెలల కాలంలో 55 వేల ఉద్యోగాల కల్పించామని తెలిపారు. మీరు పదేళ్లలో ఎంత అభివృద్ధి చేశారో చెప్పండి..మేము 11 నెలల్లో ఎంత అభివృద్ధి చేశామో చూపిస్తామని హరీష్ రావు చర్చకు సిద్ధమా..అని సవాలు విసిరారు. మన ప్రభుత్వంలో ఎన్ని అభివృద్ధి పనులు చేస్తున్నాం..అవన్నీ ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు వివరించాలని సూచించారు. జనవరిలో కొంతమంది పార్టీ నాయకులకు పదవులు ఇస్తాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో మన సత్తా చాటాలని పిలుపునిచ్చారు. మరోసారి మనం అధికారంలోకి రావాలి ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణలో బీఆర్ఎస్ ఉండదని, హరీష్ రావు కూడా పక్క చూపులు చూస్తున్నాడని, చివరికి పార్టీలో తండ్రి, కొడుకు, కూతురు తప్ప ఎవరూ మిగలరని జోష్యం చెప్పారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ పదేళ్లలో నిరంకుశ పాలనపై పోరాడాడు, దేశంలో కులగణన చేస్తున్న పార్టీ కాంగ్రెస్ ఒక్కటే..ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంత్రి దామోదర రాజనర్సింహా మాట్లాడుతూ దేశంలో చరిత్రలో ఎన్నడూ చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ కులగణన చేస్తుందని ఆయన అన్నారు. 60 ఏళ్ల సుధీర్ఘ ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రం కోసం సోనియాగాంధీ గుర్తించి రాష్ట్రం ఇచ్చిందన్నారు. కానీ ఎక్కడా కూడా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు మహాలక్ష్మీ పథకానికి రూ.3600 కోట్ల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కోటి 10లక్షల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఉపయోగించుకున్నారన్నారు. అదే విధంగా 46లక్షల మందికి ఉచిత కరెంట్, గ్యాస్ పథకం అందించామని తెలిపారు. నాడు ప్రతి పేదవాడికి వ్యవసాయ భూమి, ఇండ్లు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదన్నారు. కులగణన జరగాలి అందరికి సంక్షేమ పథకాలు అందాలని ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రాష్టంలో ప్రతి పేదవాడికి వైద్య సేవలు అందించేందుకు గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకువచ్చాడని, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం 1375 రకాల చికిత్సల కోసం ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచామని తెలిపారు. జాబ్ క్యాలెండర్ కచ్చితంగా అమలు చేసి తీరుతామని, ఇప్పటి వరకు 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, వచ్చే ఏ ఎన్నికలయిన కాంగ్రెస్ పార్టీనే గెలిచే విదంగా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీ నిర్మలాజగ్గారెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, కార్పోరేషన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, నీలం మధు ముదిరాజ్, సీడీసీ చైర్మన్ రాంరెడ్డి, తోపాజీ అనంతకిషన్, ఆంజనేయులు, కూన సంతోష్ కుమార్, షఫీ వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హన్మకొండకు సిఎం రేవంత్ రెడ్డి

- ఆర్ట్స్ కాలేజీలో ఇందిరా మహిళా శక్తి సభ - 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు శంకుస్థాపన వరంగల్ మహానగరానికి రూ.4,962.47కోట్లు కేటాయింపు



హైదరాబాద్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తం గా ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలను నిర్ణయించింది. ప్రజాపాలన ప్రజా విజ యోత్సవాల్లో భాగంగా మంగళవారం వరంగల్లో నిర్వహించే వేడుకల్లో సిఎం రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో హన్మకొండ, వరం గల్, కాజీపేట ట్రైసిటీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వరంగల్ తీసుకుంది. వరంగల్ మహానగర అభివృద్ధికి మునుపెన్నడూ ఏలని విధంగా దాదాపు రూ.5 వేల కోట్లతో వివిధ పనులకు నిధులను కేటాయించింది. సిఎం పర్య టనలో భాగంగా మంగళవారం నాడు ప్రారంభో త్సవాలు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ముఖ్యంగా కాళోజీ కళాక్షే త్రాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారం భించనున్నారు. అనంతరం హన్మకొండ ఆర్ట్స్ కాలేజీలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. సభకు ఇందిరా మహిళా శక్తి సభగా నామక రణం చేశారు. ఈ కార్యక్రమాలను విజయ వంతం చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వారం రోజులుగా మంత్రులు అక్కడే మోహా రించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సిఎం షెడ్యూల్ : మధ్యాహ్నం 2:30 గంటలకు హన్మకొండ కుడా గ్రౌండ్స్ హెలిపాడ్కు సిఎం చేరుకుంటారు. ముందుగా కాళోజీ కళాక్షేత్రం ప్రారంభించి ఆర్ట్ గ్యాలరీని సందర్శిస్తారు. 3 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ లో ఏర్పాటు చేసిన విజ యోత్సవ వేదికకు చేరుకుంటారు. 3:20 గంట లకు అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించి.. మహిళా స్వయం సహాయక సంఘాలు, మండల సమాఖ్య, జిల్లా సమాఖ్య సభ్యులతో ముఖా ముఖి మాట్లాడుతారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి అక్కడే శంకుస్థాపన చేస్తారు. ఇందిరా మహిళా శక్తి పథ కంలో భాగంగా బ్యాంక్ లింకేజ్ చెక్కులు, బీమా చెక్కులు పంపిణీ చేస్తారు. అనంతరం వేదికపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. ఉమ్మడి వరంగల్ కు రూ. 4962.47 కోట్లు వరంగల్ మహా నగరం అభివృద్ధి కి గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.4962.47 కోట్లు కేటాయించింది ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాల తో వివిధ విభాగాల పరిధిలో నగ రంలో చేపట్టే పనులకు ఈ నిధులు మంజూరు చేసింది. విజయోత్సవం లో భాగంగా కొన్ని పనులకు పరిపాలన అను మతులు మంజూరు చేస్తూ వరుసగా ఉత్తర్వులు జారీ చేసింది. వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ : రూ.4,170 కోట్లు మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణ: రూ. 205 కోట్లు కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ : 160.92 కోట్లు టెక్స్ టైల్ పార్కులో రోడ్లు, స్కూల్స్, సదుపాయాలు ..రూ.33.60 కోట్లు టెక్స్ టైల్ పార్క్ కు భూములు ఇచ్చిన రైతులకు 863 ఇందిరమ్మ ఇండ్లు.. రూ. 43.15 కోట్లు కాళోజీ కళాక్షేత్రం రూ.85 కోట్లు పరకాల నుంచి ఎర్రగట్టు గుట్ట వరకు రోడ్డు విస్తరణ : రూ.65 కోట్లు నయీమ్ నగర్ బ్రిడ్జి నిర్మాణం: రూ.8.3 కోట్లు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ రూ.32.50 కోట్లు ఇన్నర్ రింగ్ రోడ్ రూ.80 కోట్లు భద్ర కాళి ఆలయం వద్ద పాలిటెక్నిక్ కాలేజీ న్యూ బిల్డింగ్: రూ.28 కోట్లు గ్రేటర్ వరంగల్ మున్సి పాలిటీ పరిధిలో రోడ్లు : రూ. 49.50 వరంగల్ ఉర్దూ భవన్, షాదీ ఖానా : 1.50 కోట్లు

# ఎస్టీ (లంబాడి ) రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఛలో లగచర్ల

**- గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్**






కొండాపూర్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : గిరిజనులకు అండగా వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల రోటి బండ తాండ, పులి చర్ల తాండ, గడ్డమిది తాండ, ఈదులకుంట తాండ, మైసమ్మ గడ్డ తాండల గిరిజన బాధితులను మహిళలను రైతులకు వారి సమస్యలు తెలుసుకుని వారిని పరామర్శించడానికి ఈనెల 20వ తేదీన గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో చలో లగచర్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు వినోద్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమానికి కొండాపూర్ మండలం లోని అన్ని తండాల వారు సంఘ కమిటీల వారు ,యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని అన్నారు ఎస్టీ (లంబాడి ) రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని, రాజకీయ లబ్ది కోసం లంబాడి రైతులను బలి చేస్తే ఊరుకునేది లేదని రాజ్యాంగ బద్దంగా పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం కొండాపూర్ మండల అధ్యక్షుడు ధర్మీయా నాయక్, గిరిజన విద్యార్థి సంఘం కొండాపూర్ మండలం అధ్యక్షుడు జయేందర్ నాయక్, అర్జున్ నాయక్, నామ్య నాయక్, శంకర్, విజయ్, వరుణ్ సంతోష్ లు పాల్గొన్నారు.

---

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీలో ప్రతిభ చూపిన సదాశివపేట వాసి

సదాశివపేట,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఖమ్మంలో జరిగినటువంటి రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో సదాశివపేటలోని శ్రీకృష్ణ నగర్ కాలనీ వాసుడు సాలె నరసింహులు ప్రతిభ కనబరిచాడు. త్వరలో మధ్యప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో జరిగేటటువంటి టోర్నమెంట్ కు ఎంపిక అయ్యాడు. కరాటే మాస్టర్లు అరిఫ్ అహ్మద్, సాజిద్ గ్రాండ్ మాస్టర్, మహమ్మద్ అలీ, బెల్ బహదూర్, వంశీ ఎంపికైన కరాటే విద్యార్థికి సన్మానించడం జరిగింది.



---

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

**- నిరుపేద విద్యార్థులకు ఆటో రవాణా సౌకర్యం కల్పించిన సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామ నిరుపేద విద్యార్థులకు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు సొంత నిధులతో ఉచిత ఆటో రవాణా సౌకర్యాన్ని సోమవారం స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజల తో కలిసి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల చదువుల కొరకు ఎల్లప్పుడూ తన వంతు సహకారం ఉంటుందని అన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు తన సొంత నిధులతో ఈ రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ రాజకీయాలకు అతీతంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, మల్లేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లు కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి , దోమడుగు శంకర్ , హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, గౌరీ శంకర్ గౌడ్, మొగులయ్య, తుపాకుల రాజు, సత్యనారాయణ, భాస్కర్, సూర్యనారాయణ, యాదగిరి, యాట దయానంద్, చాకలి ప్రకాష్, తలారి దయానంద్, నాగరాజు చంద్రారెడ్డి, లక్ష్మణ్, రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పట్టా సర్వే నంబర్ 99 భూమిలో కడీలు పాతి భూమి కబ్జా



జహీరాబాద్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : ఝూరసంఘం మండల్ కుప్ప నగర్ గ్రామం సంబంధించినటువంటి పట్టా సర్వే నంబర్ 99 చల్లా రాచిరెడ్డి పర్భరెడ్డి సంబంధించినటువంటి వ్యవసాయ భూమిలో అదే సర్వే నంబర్ లో ఉన్నటువంటి ఉల్లిగడ్డ మణయ్య తండ్రి సంగప్ప అనే వ్యక్తి అక్రమంగా మా యొక్క పంటనూ నాశనం చేసీ మా భూమిలో కడీలు పాతి కబ్జా చేస్తున్నాడు. ఈ విషయమై ఝురసంఘం పోలీస్ స్టేషన్ లో ఎస్సై ని కలిసి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించిన ఎస్ఐ మా ఫిర్యాదును అంగీకరించక ఉల్లిగడ్డ మానయ్య తండ్రి సంగప్ప వద్ద బాగా డబ్బు, పలుకుబడి ఉన్నవ్యక్తి కావున ఝురాసంగం ఎస్సై ఆయనకు ఆయనకనుకూలంగా మాట్లాడుతూ మమ్మల్ని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. కావున మా పై దయ తలచి మా భూమిని రక్షించి ఉల్లిగడ్డ మాన్నయ్యను, ఝురాసంగం ఎస్సై పై విచారణ జరిపి చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోగలరని, మాకు వారసత్వంగా వచ్చినటువంటి మా భూమిని ఇప్పించగలరని కోరుతున్నాము.

---

# భక్త కనకదాస్ గొప్ప ఆధ్యాత్మిక వేత్త




నారాయణఖేడ్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : నారాయణఖేడ్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గం అధ్యక్షులు ప్రభాకర్ ఆదేశానుసరం సంఘం కార్యాలయంలో నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు అంజన్న ఆధ్వర్యంలో కనకదాస్ 515వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా కురుమ సంఘం నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు సెంటెల్లి అంజన్న, యువత ఉపాధ్యక్షులు, బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ మాట్లాడుతూ కురుమలు కనకదాస్ అడుగు జాడల్లో నడవాలని కనకదాసుతో ముడిపడి ఉన్న అత్యంత ప్రసిద్ధ కథలలో ఒకటి శ్రీకృష్ణుని పట్ల ఆయనకున్న భక్తి. కనకదాసు ఉడిపిలోని కృష్ణుని ఆలయాన్ని సందర్శించినప్పుడు, అతని తక్కువ కులం కారణంగా ప్రవేశించడానికి అనుమతించలేదని చెబుతారు. తీవ్రంగా బాధపడ్డ కనకదాసు గుడి బయట కూర్చుని భక్తిగీతాన్ని రచించాడు. అతని అచంచలమైన భక్తితో కదిలిపోయిన శ్రీకృష్ణుడు కనకదాసు దేవతా దర్శనం కోసం విగ్రహాన్ని తిప్పినట్లు చెబుతారు. ఈ క్షణం కులమతాలకు అతీతంగా అందరికీ దైవానుగ్రహం మరియు సమానత్వానికి ప్రతీకగా చెప్పబడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం యుధ్యక్షులు బీజేపీ నారాయణఖేడ్ మండల అధ్యక్షులు సిందోల్ దశరథ్ కురుమ, కురుమ సంఘం నాయకులూ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రతి ఇంట్లో మరుగుదొడ్లు వినియోగించాలి

**- మరుగుదొడ్లు లేని వారు నూతనంగా నిర్మించాలి.**
**- మరుగుదొడ్ల వినియోగం-మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక**
**- చంద్రశేఖర్, అదనపు కలెక్టర్**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : మరుగుదొడ్లు వినియోగించడం మహిళల ఆత్మ గౌరవం కి ప్రతీక అని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం–2024 సందర్భంగా మరుగుదొడ్డి – మన ఆత్మ గౌరవం అనే అంశంపై నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మన మరుగుదొడ్డి – మన ఆత్మగౌరవం అనే కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈనెల 19 నుండి వచ్చే నెల 10 వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామాలుగా మార్చడానికి అనేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో పాఠశాలల్లో ఇతర విద్యా సంస్థల్లో మహిళా స్వయం సహాయక సంఘాలతో అవగాహన సదస్సులు నిర్వహించి మరుగుదొడ్ల వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వారికి నూతన మరుగుదొడ్ల నిర్మాణం కోసం మంజూరు చేసి వారు మరుగుదొడ్లు నేర్పించుకునేలా చూడాలని సూచించారు. జిల్లాలోని అన్ని గ్రామాలను ఓడిఎఫ్ ప్లస్ గ్రామంలో చేసుకోవాలన్నారు. కళాజాత బృందాలతో గ్రామాలలో చైతన్య కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు ఓడిఎఫ్ పై అవగాహన కల్పించాలన్నారు. చిన్న చిన్న మరమత్తుల కారణంగా మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటికి మరమ్మతులు చేపట్టి వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాలు పట్టణాలలో ప్రజా శౌచాలయాలు అవసరమైన చోట నూతనంగా నిర్మించాలన్నారు. ఆయా గ్రామాలు పట్టణాలలోని ప్రజా షోచాలయాలు, సామూహిక మరుగుదొడ్లను సుందరీకరించాలని అలా సుందరీకరించిన వాటికి జిల్లా మరియు మండల స్థాయిలో బహుమతులు అందజేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ జ్యోతి, జెడ్పి సీఈవో, జానకిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

---

# ఎస్సీ కాలేజ్ హాస్టల్ విద్యార్థుల ఆన్లైన్ సమస్యను పరిష్కరించాలి

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : విద్యార్థుల స్టడీ సర్టిఫికెట్ లను మాత్రమే పరిగణలోకి తీసుకోవాలని ఎస్సీ, డిపార్ట్మెంట్ అటాచ్డ్ హాస్టల్ విద్యార్థుల ఆన్లైన్ సమస్యను వెంటనే పరిష్కరించలని కోరుతూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్ ) అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ ) సంఘాల ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్, ఎస్ఎఫ్ఐ సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి అశోక్ ఈ మహేష్ లు మాట్లాడుతూ విద్య సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలైనా ఇప్పటివరకు ఎస్సీ కళాశాల హాస్టల్లో చదువుకునే విద్యార్థుల ఆన్లైన్ సమస్య పరిష్కారం కావడం లేదని విద్యార్థుల స్టడీ సర్టిఫికెట్ ఆధార్ కార్డులలో ఒకే పేరు లేకపోవడంతో ఆధార్ కార్డులో సరిచేసుకురావాలని అధికారులు అంటున్నారని ఆధార్ కార్డు లో సరి చేసుకునేందుకు రోజుల తరబడి ఆన్లైన్ సెంటర్ల వద్ద విద్యార్థులు పడిగాపులు కాస్తు విద్యకు దూరం అవుతున్నారని ప్రస్తుతం విద్యార్థుల యొక్క స్టడీ సర్టిఫికెట్ లో ఉన్న పేరు నే హాస్టల్లో నమోదు చేయాలని విద్యార్థి స్టడీ సర్టిఫికెట్ తో పాటు ఆధార్ లింక్ అనేది ఒక్క దళితులకు మాత్రమే ఈ నిబంధన ఉందని గిరిజన, బలహీన వర్గాల విద్యార్థులకు ఇలాంటి ఆదేశాలు లేవని ఉన్నత అధికారులు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయకుండా విద్యార్థుల స్టడీ సర్టిఫికెట్ తోనే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం

**- సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి**



గుమ్మడిదల,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన నిరుడు పెంటయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అండగా ఉంటామంటూ భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి మల్లేష్ గౌడ్ తాజా మాజీ సర్పంచ్ లు కంచర్ల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, దోమడుగు శంకర్, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్, గౌరీ శంకర్ గౌడ్ ,మొగులయ్య, తుపాకుల రాజు, సత్యనారాయణ, భాస్కర్, సూర్యనారాయణ, యాదగిరి, యాట దయానంద్, చాకలి ప్రకాష్, తలారి దయానంద్, నాగరాజు చంద్రారెడ్డి, లక్ష్మణ్, రమేష్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఫీడర్ నిర్వహణలో భాగంగా నేడు సంగారెడ్డి పట్టణంలో అంతరాయం





సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : నేడు అనగా మంగళవారం సంగారెడ్డి పట్టణం నుండి కొన్ని ప్రాంతాల్లో ఉదయం 10 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకి అంతరాయం జరుగుతుందని సంగారెడ్డి పట్టణ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ మీడియాతో తెలిపారు. అలాగే సంగారెడ్డి పట్టణంలోని విద్యుత్ కు అంతరాయం జరుగుతున్న క్రింద తెలిపిన ప్రదేశాలలో సంగారెడ్డి పట్టణ ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు. సినిమా రోడ్, శివాజీ నగర్, జలాల్‌భాగ్, అంబేద్కర్ సర్కిల్, స్టేడియం గ్రౌండ్స్, సాయికృపా నగర్, నేతాజీ నగర్, బాబా నగర్, భగత్ సింగ్ నగర్, నారాయణ రెడ్డి చౌక్, అప్పర్ బజార్...ఈ విద్యుత్ అంతరాయానికి పైన తెలిపిన ప్రదేశాలలో సంగారెడ్డి పట్టణ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకరించగలరు అని సంగారెడ్డి పట్టణ విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ సంతోష్ మీడియాతో తెలిపారు.

# లగచర్లలో పార్మా పేరిట భూదందా..

**- 1350 ఎకరాల భూ సేకరణకు యత్నం - రైతులు కలెక్టర్ ను కొట్టలేదు - రాజకీయ కోణంలో కుట్ర జరిగింది - కాంగ్రెస్ వాళ్లు ప్రజలను బయబ్రాంతులకు గురిచేశారు - జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోట్ హుసన్ నాయక్**



కరస్పాండెంట్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : లగుచర్లలో ఫార్మా పేరిట భూదందాకు తెరలేపారని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాతోట్ హుసన్ నాయక్ అన్నారు. సోమవారం సాయంత్రం సంగారెడ్డి కంది సెంట్రల్ జైల్లో ఉన్న లగచర్ల ఘటనలో అరెస్టు అయిన 16 మందితో జాతీయ ఎస్టీ కమిషన్ బృందం సుదీర్ఘంగా వివరాలు సేకరించింది. ఈ సందర్బంగా కమీషన్ సభ్యుడు జాతోట్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ లగచర్లలో భూమి కావాలని అక్కడేదో ఫార్మా ఏర్పాటు చేస్తాం. పబ్లిక్ భూ సేకరణ చేస్తాం..మీ బతుకులు మారతాయి..మీ జీవితాలు మారుతాయని అక్కడున్న లీడర్లు వారిని ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. దాదాపు ఎనిమిది నెలల నుంచి ఈ గవర్నమెంట్ ఎప్పొడొచ్చిందొ అప్పటి నుంచి అక్కడేదో కొడంగల్ బిడ్డలను ఉద్ధరించి అందరికి ఉద్యోగాలు వచ్చేట్టు బతుకులు మార్చేస్తామని చెప్పారు. అదే ఉద్దేశంతో అందరి ల్యాండు సేకరించాలని చెప్పి గ్రామసభలు పెట్టి అభిప్రాయ సేకరణ చేయాలను కున్నారు..కానీ చేయలేదు. 1350 ఎకరాలు కావాలని అక్కడ ఫార్మా కంపెనీలు పెడతామని అక్కడ ఉన్న లీడర్స్ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి వారిని ఇబ్బడికి గురి చేశారని కలెక్టర్ అధికారులపై దాడి చేశారని పోలీసులు, లీడర్లు భయభ్రాంతులకు గురి చేసి దాడులకు పాల్పడ్డారని, దాంతో ఊర్లో ఒక్కరూ లేరు..గ్రామాల్లో ముసలివాళ్లు, చేతగాని వాళ్లు ఉన్నారు. వయసులో ఉన్న పిల్లలు గానీ పెద్దలు గానీ ఎవ్వరూ లేరు దీనికి కారణం పోలీసులు చేసిన నిర్వాకం..గ్రామంలో సిగ్నల్స్ లేకుండా చేసి బలవంతంగా కొంతమందిని ఎత్తుకొచ్చారు. దీనికి కారణం కలెక్టర్ ను కొట్టారని, నిజంగా అక్కడ రాజకీయ డ్రామా నడుస్తుంది. కాంగ్రెస్ కార్యకర్త లోకల్ లీడర్లు కొంతమంది ఇబ్బంది పెట్టారు. గ్రామ సభ అంటే గ్రామాల్లో పెట్టాలి. కలెక్టర్ కొట్టలేదు అని చెబుతున్నారు, శేకర్ అనే ఒక కాంగ్రెస్ కార్యకర్త స్థానికంగా ఉన్న ఎస్టీలను అసభ్య పదజాలంతో దూషించాడన్నారు. సీఎం అన్న వచ్చి బెదిరిస్తున్నారు అని బాధితులు చెప్పారని వివరించారు. జైలులో ఉన్న మొత్తం 21 మందితో నేను మాట్లాడను. అక్కడ రాజకీయ కోణంలో కుట్ర జరిగింది అనేది తెలిసిందని వివరించారు. కలెక్టర్ నీ కొంత మంది ఊరిలోకి తీసుకొచ్చారు, వచ్చింది కలెక్టర్ అని అక్కడి వారికి తెలియదు, కలెక్టర్ పట్ల వాళ్ళు దురుసుగా ఏం లేరన్నారు. జైల్ లో ఉన్నవారు అమాయకులు.. అసలు కొట్టినవారు జైల్ లో లేరు, లీడర్లు ఎవరు పేరు చెపితే వారిని వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైల్ లో ఉన్నవారు అసలు ఊరిలో లేరు, కొందరు కాలేజీలో ఉన్నవారు, కొందరు కూలీ పనికి వెళ్ళినవారిని పట్టుకువచ్చారన్నారు. రాజకీయ కుట్ర కోణంలో వాళ్ళను పట్టుకొచ్చి లోపల వేశారు అని చెపుతున్నారు, అధికారం ఉంది అని కొంతమంది ఎత్తుకు పై ఎత్తు వేసుకుంటూ అక్కడ అరాచకం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా వాళ్ళు భూమికి వదులుకోవడానికి సిద్ధంగా లేరు, రైతుకు భూమికి బదులుగా భూమి ఇవ్వాలన్నారు. ఇక నుంచి వాళ్ళ గ్రామంలోకి పోలీసులు వెళ్ళటానికి వీలులేదు, ఇంకా పోలీసులు, అధికారులు అతి ఉత్సాహం చూపిస్తే వారిని అరెస్టు చేయిస్తానని హెచ్చరించారు. సీఎస్ కి డీజీపీ కి ఆదేశాలు ఇచ్చాం, అధికారులు తప్పు చేసి ఉంటే అక్కడ నుంచి బైటకి పంపాలని సూచించామన్నారు. మా ఎస్టీ కులస్తులకు కమిషన్ అండగా ఉంటది, తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చూస్తామని హెచ్చరించారు.

# ప్రజా పోరాటాలను బలపర్చండి

**- సిపిఎం పార్టీకి విడివిడిగా విరాళాలు ఇవ్వండి**

**- సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలకు విడివిడిగా విరాళాలు ఇవ్వాలి**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య**




సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : జనవరి 25 నుంచి 28 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్న సందర్భంగా ఈరోజు శ్రామిక భవన్లో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే రాజయ్య మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా అనుసరిస్తున్న నయా ఉదారవాద ఆర్థిక విధానాలు పారిశ్రామికరంగాన్ని వ్యవసారంగాని దివాలా తీశాయి. విద్య వైద్యం సామాన్యులకు సామాన్యులకు అందని ద్రాక్షల మారింది, ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయి పెరిగాయనిఆయన అన్నారు ప్రజలు చమటోడ్చి నిర్మించిన ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుంది. దేశంలో ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులపై, రాష్ట్రాల హక్కులపై, రాజ్యంగంపై దాడి జరుగుతుంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై, ప్రభుత్వ రంగ రక్షణ కోసం సిపిఐ(ఎం) ఉద్యమిస్తుంది. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను, చట్టాలను లేబర్ కోడ్స్ పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని అన్నారు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు అనేక ఆశలు పెట్టుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుంది. హామీల అమలుకోసం సిపిఐ(ఎం) పోరాడుతుంది. ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీలంగా పోరాడుతూనే రాష్ట్ర అభివృద్ధి కోసం సిపిఐ(ఎం) అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నది. సమస్యలపై ప్రజలను సంఘటితపర్చుతూ, లౌకిక, ప్రజాస్వామ్య, విలువల పరిరక్షణకై మరియు అవినీతి, అధిక ధరలు, నిరుద్యోగంకు వ్యతిరేకంగా, కార్మిక, రైతాంగ హక్కుల రక్షణ కోసం, కనీస వేతనాల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఐ(ఎం)ను ఆదరించి, అండగా నిలబడతారని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు సంగారెడ్డి జిల్లాలో సింగూర్ జలాలు సాగు, త్రాగుకు ఇవ్వాలని, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని సిపిఐ(ఎం) పోరాడింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెతుకుసీమ పోరుబాట పేరుతో పాదయాత్ర నిర్వహించాము. మెట్రోరైల్ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు పొడగించాలని పటాన్చెరు నుండి సంగారెడ్డి వరకు సిపిఎం పాదయాత్ర నిర్వహించింది. విద్యా, వైద్యం, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, కాలుష్యం, రోడ్లు, నిమ్స్, భూములు కోల్పోయిన నిర్వాసితుల రైతులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, రైతాంగ, కార్మిక సమస్యలు, విద్యార్థులు, యువకులు, మహిళలు, ప్రజల సమస్యల పరిష్కారానికై నిత్యం పోరాడుతూ ముందుకు సాగుతున్న సిపిఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్ గౌడ్,రాజశేఖర్,సుజీత్,కిరణ్,రాజు, మెగరాజు,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

**- మల్టీ పర్పస్ వర్క్ విధానం రద్దు చేయాలి**




కొండాపూర్,నవంబర్ 19 ( మెతుకు సీమ న్యూస్) : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని మల్టీపర్పస్ వర్క్ విధానం రద్దు చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ కొండాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగింది. సూపర్డెంట్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత మూడు నెలలుగా పంచాయతీ కార్మికులకు వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల కార్మికులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు, అని అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన స్థానికంగా స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్మికులకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఈ మండలంలో నెలకొన్నదని అన్నారు, పంచాయతీ కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, మల్టీపర్పస్ వర్క్ విధానం రద్దు చేసి కార్మికులకు పని భారం తగ్గించాలని కోరారు, ఈఎస్ఐ, పిఎఫ్, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు, జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన పంచాయతీ కార్మికులను తీసుకోవాలని కోరారు, గత ప్రభుత్వం సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకొస్తే కనీస వేతనం 18000, పంచాయతీ కార్మికులను పరిమినెంట్ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలని కోరారు, ప్రతినెల పంచాయతీ కార్మికులకు సబ్బులు, నూనె, బెల్లం, బ్లౌజులు, వంటివి ఇవ్వాలని అధికారులు చెబుతున్న పంచాయతీ కార్యదర్శులు పంచాయతీ కార్మికులకు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు ఈ మండలంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు, పంచాయతీ కార్మికుల సమస్యల్ని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్యలు పరిష్కారం చేసి పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరారు లేని పక్షములో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సంజీవులు, వెంకయ్య,నాయకులు రాజు విజేందర్, సత్యమ్మ, సుశీల, కవిత, రవి, అనంతయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by baindla Srinivas,Madava nagar,Sangareddy-502001,Telangana State,
Phone No. 9032793832 Mail id:methukuseemanews@gmail.com